# ప్రజాజ్యోతి

ముులుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

## వరంగల్

సోమవారం 26-05-2025 పేజీలు : 10


### కాళేశ్వరంలో పుష్కర స్నానం ఆచరించిన

# రాష్ట్ర మంత్రి సీతక్క



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 25 (ప్రజా జ్యోతి)**
ఆదివారం రోజున సరస్వతి పుష్కరాల్లో భాగంగా సరస్వతి ఘాట్ వద్ద రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పుష్కర స్నానం ఆచరించి 11వ రోజు నిర్వహించిన సరస్వతి నవరత్న మాలా హారతి లో పాల్గొన్నారు. ప్రకాశవంతమైన దీపాల వెలుగులో త్రివేణి సంగమం దేవమంది రంలా మెరిసింది. కాశీ పూజారులు వేదఘోషల మధ్య హారతిని నిర్వహించారు. సరస్వతి నవరత్న మాల హారతిలో పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామాణాభి వృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ఈ పుణ్య ఘడియలు అందరికీ శ్రేయస్సును, శుభాన్ని కలిగించా లని, సరస్వతి అమ్మవారి కృపతో మన తెలంగాణ అభివృద్ధి బాటలో పయనించాలని అమ్మవారిని ప్రత్యేకంగా పూజించినట్లు తెలిపారు. కార్యక్రమాన్ని ఆసాంతం దిగ్విజయంగా నిర్వహిస్తున్నం దుకు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీ కృష్ణ, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్య నారాయణ రావు, సీఎంఓ కార్యదర్శి శ్రీనివాస రాజు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ నిధుల దుర్వినియోగం

**కేటచ్చినా పనులకు కాకండ నిదులను ఇంతర పనులకు కేటాయింపు**

**జనసంచారం లేని ప్రాంతంలో నచ్చిన వ్యక్తుల వ్యవసాయ క్షేత్రాలకు సిసి రోడ్లు పోస్తున్న వైనం**

**పట్టించుకోని కార్యదర్శి, ఎ,ఈ**




నర్సింహులపేట మే 25 (ప్రజా జ్యోతి)ః
మహాత్మా గాంధీ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత సి.సి రోడ్లు, జన అవాస ప్రాంతాలలో వేయడానికి అనుమతులు మంజూరి చేయగా, రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలలో ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్లు గ్రామాలలో సిసి రోడ్లు ఎక్కడ అవసరం ఉన్నాయో గుర్తించి వాటి నిర్మాణానికి తీర్మాణాల కాఫీలను సంబంధిత పంచాయతీరాజ్ శాఖ మండల ఏ.ఈ.,కి అందించడం జరిగింది.

### భక్తులతో పోటెత్తిన

# కాళేశ్వర క్షేత్రం




**పుష్కరాలు తుది దశకు చేరుకోవడంతో పెరిగిన భక్తుల రద్దీ**

**పుణ్యస్నానాతో పులకించిన భక్తులు**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 25 (ప్రజా జ్యోతి)**
సరస్వతి నదీ పుష్కరోత్సవాలు 11వ రోజు భక్తులు పెద్ద సంఖ్యలో అత్యంత భక్తిశ్రద్ధలతో పుణ్యస్నానాలు ఆచరించారు.తెల్లవారుజామున నుండే భక్తుల రద్దీ పెరిగి, పెద్ద ఎత్తున భక్తులు కాళేశ్వరం చేరుకుంటూ త్రివేణి సంగమం నదీతీరంలో పవిత్ర పుణ్య స్నానాలు చేసి స్వామి వారి దర్శనానికి దేవాలయానికి చేరుకున్నారు.దేవస్థానం అధికారులు, జిల్లా యంత్రాంగం పుష్కర ఏర్పాట్లను, దర్శనానికి అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఏర్పాట్లుపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. భక్తుల సౌకర్యార్థం ఘాట్ వద్ద బట్టలు మార్చుకునే గదులు, మంచినీరు, ప్రాథమిక చికిత్సా కేంద్రాలు, పోలీసు సహాయం, అపరిశుభ్రత నివారణకు ప్రత్యేక బృందాలు ఏర్పాట్లు చేశారు.తాత్కాలిక బస్ స్టాండ్ నుండి సరస్వతి ఘాట్ వరకు, అక్కడి నుండి దేవాలయం సమీపం వరకు ఆర్టీసీ, సింగరేణి ఉచిత షటిల్ బస్సులు ఏర్పాటు ద్వారా భక్తులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించారు. పరిశుభ్రత, భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణపై జిల్లా కలెక్టర్ నిత్యం సమీక్ష నిర్వహిస్తున్నారు. పుష్కర సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు, వైదిక కార్యక్రమాలు, సాయంత్రం సరస్వతి నవరత్న మాలా హారతి, సాంస్కృతిక భక్తి ప్రదర్శనలు నిర్వహించారు. ప్రజలు పుష్కరాలను ఆచార సంప్రదాయాలకు తగ్గట్టు నిర్వహిస్తూ, నిబంధనలు పాటిస్తూ పాల్గొనాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. నవరత్న మాల హారతి వీక్షించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వదు వరులను ఆశీర్వదించి

**కానుకలు అందించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి.**

**రాయపర్తి, మే 25, ప్రజా జ్యోతిః** పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశశ్విని ఝాన్సీ ఆదేశాల



మేరకు ఆదివారము రాయపర్తి మండలం,జయరాం తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ అచ్చ కుమారుడు నవీన్-అనూష ల వివాహ రెసెప్షన్,వేడుకలో పాల్గొని,నూతన వధువరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి.ఈ వేడుకలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు భూక్యా సమ్మయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు గుగులోత్ వెంకన్న,మండల ఏస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య,ఊళ్లేంగల నర్సయ్య,బానోత్ వెంకన్న,బోయిని శ్రీనివాస్,బాధవత్ లకపతి,మరియు స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణ ఉపాధి మేళను సద్వినియోగం చేసుకోవాలి

**-ఆత్మకూర్ ఎంపీడిఓ శ్రీనివాస్ రెడ్డి**

**ఆత్మకూర్,మే25(ప్రజాజ్యోతి):** మండలంలోని అన్ని గ్రామాల నిరుద్యోగ యువతి యువకులకు ఉచిత శిక్షణ ఉపాధి అవకాశాల కోసం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎం శ్రీనివాస్ రెడ్డి ఏపిఎం లలితాదేవి ఆధ్వర్యంలో ఉపాధి మేళ నిర్వహించబడును.గ్రామీణ ప్రాంతాలలో పేద నిరుద్యోగ యువతీ యువకులకు కేంద్రగ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన పథకం రాష్ట్ర ప్రభుత్వం ఈజీఎంఎం సంయుక్తంగా శ్రీ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో కంప్యూటర్ కోర్స్ స్పోకెన్ ఇంగ్లీష్ ఇంటర్నెట్



కాన్సెప్ట్ కమ్యూనికేషన్ స్కిల్స్ సాఫ్ట్ స్కిల్స్ యూ స్కిల్స్ పర్సనాలిటీ డెవలప్మెంట్ వేర్ హౌస్ అసోసియేట్ రంగాల్లో శిక్షణ నిచ్చి ఉపాధి అవకాశం కల్పించబడును అని తెలిపారు.వేర్ హౌస్ అసోసియేట్ రంగాల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశం కల్పించబడును అని తెలిపారు.శిక్షణకాలం ఐదు నెలలు శిక్షణ కాలములో యూనిఫాం బుక్స్ ఉచిత భోజనం మరియు వసతి కల్పించబడును శిక్షణ పూర్తి అయిన తర్వాత 3000 రూపాయల స్కాలర్షిప్ ఉద్యోగ అవకాశం కార్పోరేట్ కంపెనీల యందు ఇవ్వబడును.ఈజీ ఎం ఎం ఎస్ డి సి సర్టిఫికెట్స్ ఇవ్వబడును.ఈ అవకాశం ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాల నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.

## వెంకటాపూర్ లో ఈతకు వెళ్లి వ్యక్తి మృతి

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ఈతకు వెళ్లి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ములుగు జిల్లా వెంకటాపూర్



మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన నాయిని శ్రీకాంత్(27)శివునికుంట సమీపంలో ఉన్న ర్యాంపులో ఈతకు వెళ్లి మృతి చెందాడు.ఎస్సై జక్కుల సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటాపూర్ గ్రామానికి చెందిన నాయిని శ్రీకాంత్ శనివారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో మద్యం సేవించి గ్రామంలో ఉన్న ఒక ర్యాంపులో ఈతకు తోటి స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లాడు. మద్యం సేవించిన అతను ర్యాంపులో దూకి ఈత కొడుతున్న క్రమంలో మునిగిపోయి మృతి చెందినట్లు తెలిపారు. స్థానికులు చూసి పోలిసులకు సమాచారం ఇవ్వగా గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. మృత దేహం దొరకగా ములుగు ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. అనంతరం మృతుడికి దహన సంస్కారాలు నిర్వహించారు.మృతుడికి భార్య,పిల్లలు,చెల్లి ఉన్నారు.

# అశోక్ నగర్ గ్రామ మెపా కమిటి ఎన్నిక

**ముఖ్య అతిథిగా మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్**





**ఖానాపురం మే 25(ప్రజాజ్యోతి):** ఖానాపూర్ మండలం అశోక్ నగర్ మెపా గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షులు యాట రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా అధ్యక్షులు తాల రవీందర్, ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ల సమక్షంలో మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. అనంతరం మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ జాతి ఐక్యత అభివృద్ధి కోసం నూతన కమిటీ సభ్యులు కృషి చేయాలని, మెపా ను గడపగడపకు తీసుకెళ్లాలని కోరారు. అనంతరం ఖానాపూర్ మండల అధ్యక్షులు యాట రవికుమార్ మాట్లాడుతూ జిల్లాలోనే ఖానాపూర్ మండలంలో ముదిరాజుల ఐక్యత కోసం కృషి చేస్తామని, జిల్లాలోనే మండలాన్ని అగ్రపతాన నిలుపుతామని అన్నారు. వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ళ రవీందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్ లు సంయుక్తంగా మాట్లాడుతూ విద్యా ఉద్యోగ సాధికారత కోసం కృషి చేస్తున్న మెపా లో ప్రతి ముదిరాజు బిడ్డ భాగస్వామి కావాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి ముదిరాజ్, సింగారపు రామకృష్ణ ముదిరాజ్ లు మాట్లాడుతూ..... జెండా ఎజెండాలు వేరైనా ముదిరాజ్ జాతి జెండా కిందనే అందరు పని చేయాలని రాష్ట్రస్థాయి నాయకులు అందుకు ముందుకు రావాలని కోరారు.అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఈ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా మండల బాధ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.**మెపా అశోక్ నగర్ గ్రామ కమిటీ**:గౌరవ అధ్యక్షులు: జినుకల సారంగం ముదిరాజ్అధ్యక్షులు: కుంట నరేశ్ ముదిరాజ్ఉపాధ్యక్షులు: కుంట శ్రీను ముదిరాజ్ప్రధాన కార్యదర్శి: గొర్రె రమేష్ ముదిరాజ్ కోశాధికారి: పోలు రమేష్ ముదిరాజ్ కార్యవర్గ సభ్యులు: దుస్స సందీప్ ముదిరాజ్, లక్క ప్రవీణ్ ముదిరాజ్, అన్నబోయిన గణేష్ ముదిరాజ్, మొలకల మహేందర్ ముదిరాజ్, గడ్డం శివప్రసాద్ ముదిరాజ్ఈ కార్యక్రమంలో..మెపా ఖానాపూర్ మండల అధ్యక్షులు యాట రవికుమార్, వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ళ రవీందర్, ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి, సింగారపు రామకృష్ణ, చిలకలపల్లి మహేందర్ ,అశోక్ నగర్ ముదిరాజ్ లు మొద్దు సాంబయ్య,కుంట నరేష్ జినుకల సారంగం,గొర్రె రమేశ్బయ్య వెంకన్న,పోలు రమేష్కుంట శ్రీనివాస్,కలవేణి ముకేష్, దుస్స సందీప్, మొలకల మహేందర్,అన్నెబోయిన గణేష్ ముదిరాజ్ లతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

# మరోడ్లు మాకే పోయలే...

**డిమాండ్ చేస్తున్న స్టానిక ప్రజాలు**

**క్రమం తప్పకుండా జి.పి కి,ఇంటి పన్ను నల్ల పన్ను చెల్లిస్తున్నాం అంటున్న గృహ యజమానులు**

**నర్సింహులపేట మే 25 (ప్రజా జ్యోతి):** మారోడ్లు మాకే పోయాయి అంటున్న స్టానిక ప్రజాలు మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని ఒకటో వార్డు లోని ఇంటి నెంబర్1-20, 1-21, 1-22 వరకు ఉన్నటువంటి గృహాలకు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా గృహ యజమానుల%శీ%, ఇంటి పన్ను నల్ల పన్ను చెల్లిస్తున్నామని, నేలకుర్తి ముత్తారెడ్డి తెలిపారు.ఇటీవల కాలంలో వచ్చినటువంటి ఉపాధి హామీ పథకంలో మావీధికి సిసి రోడ్లు పోయాలని 5 లక్షల రూపాయలు మంజూరైనట్టు ప్రోసిడింగ్ కాఫీలో ఆర్డర్ ఉన్నప్పటికీ అధికార పార్టీ నాయకులు మా వీధికి మంజూరైనటువంటి సీసీ రోడ్డు పోయకుండా, ఆపివేయగా మా ఇంటి ముందర వరకు పోయాలని అడగగా మీ ఇంటి ముందరికి పోయాలంటే ఈ బడ్జెట్ సరిపోదు వచ్చే బడ్జెట్లో అవకాశం ఉంటే చూస్తామని చెప్పగా, బాధితులు నేలకుర్తి సత్యనారాయణ రెడ్డి, సురేందర్ రెడ్డి, ముత్తారెడ్డి, మానివాస గృహాలు నర్సింహులపేట గ్రామపంచాయతీ పరిధిలోకి రావా అని నిలదీయగా సరైన సమాధానం చెప్పకుండా, అధికార పార్టీ మండల నాయకునికి నచ్చినటువంటి వ్యక్తుల యొక్క వ్యవసాయ క్షేత్రాల వరకు ప్రభుత్వ నిధులతో సీసీ రోడ్లు పోస్తున్నారని, ఇట్టి విషయంపై సంబంధిత పంచాయతీరాజ్ శాఖ అధికారిని వివరణ అడగగా పొంతన లేని సమాధానాలు ఇస్తున్నారని, బాధితులు తమ ఆవేదన వెలబుచ్చారు, ఇప్పటికైనా వెంటేన్ సంబంధిత శాఖ



అధికారులు మా వీధికి మంజూరు అయినటువంటి, ఐదు లక్షల రూపాయల సి.సి రోడ్డు పోయాలని, పోయకపోవడానికి గల కారణాలు తెలియజేయాలని, లేనియెడల సమాచార హక్కు చట్టం కింద, దరఖాస్తు సమర్పిస్తామని,మా వీధికి మంజూరు అయిన సిసి రోడ్డు పోయకుండా అడ్డుకున్న వారెవరో మాకు తెలపలాని లేని యేడల జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి అయిన ఎస్. ఈ, జిల్లా కలెక్టర్, దృష్టికి తీసుకువెళ్లడానికైనా సిద్ధంగా ఉన్నామని బాధితులు తెలియజేశారు.

## హరిలాల్ కుటుంబ సభ్యులను పరామర్శించి న తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్.

**రాయపర్తి, మే 25, ప్రజా జ్యోతిః** పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశశ్విని ఝాన్సీఆదేశాల మేరకు ఆదివారము రాయపర్తి మండలం,బంధన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ హరిలాల్ ఆనారోగ్యం తో మరణించగా ఆదివారం వారి ఇంటికి వెళ్లి ఆయనపార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినబ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్,మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,ఏ.ఎం.సీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి మండల కిసాన్ సెల్ అధ్యక్షులు నాగేశ్వరరావు, గ్రామపార్టీ అధ్యక్షులు బసటి కిషన్,మండల సీనియర్ నాయకులు మాచర్ల ప్రభాకర్,



మహేంధర్ రేడ్డి ఊళ్లేంగుల నర్సయ్య,మందాటి సుదర్శన్ రెడ్డి,సోమా,యాదగిరి, రమేష్, శ్రీ,ను,పిరని ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# పశువులను అక్రమంగా తరలిస్తున్న వ్యాను బోల్తా





**వెంకటాపురం,మే 25 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం రాత్రిపూట అక్రమంగా పశువులను కబేలాలకు తరలిస్తూ్న్న డీసీఎం వాహనం బోల్తాబడ్డ ఘటన మండలంలోని రాచపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్సై కొప్పుల తిరుపతిరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..ఆదివారం ఉదయం 6 గంటల సమయంలో తెలియ వచ్చిన సమాచారం ప్రకారం అర్ధరాత్రి సమయంలో ఒక బ్రౌన్ కలర్ డి.సి.యం వ్యాన్లోలో వనపర్తి బాలకృష్ణ రామన్నగూడెం గ్రామం,ఏటూరు నాగారం మండలం,హాట్కార్ అర్జున్ రెడ్డిపల్లి గ్రామం మహా ముత్తారం మండలం,మహమ్మద్ గౌస్ పాత పాల్వంచ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అను ముగ్గురు వ్యక్తులు కొన్ని పశువులను అక్రమంగా రవాణా చేస్తున్న క్రమంలో వెంకటాపురం మండలంలోని రాచపల్లి గ్రామ శివారులో అదుపుతప్పి పాలెం ప్రాజెక్టు కాలువలో బోల్తా పడిందన్న సమాచారం రాగా,వెంటనే వెళ్లి సంఘటన ప్రదేశాన్ని పరిశీలించగా అక్కడ వ్యాను బోల్తా పడి ఉంది.అందులో ఉన్న మొత్తం 14 పశువులలో ఎనిమిది పశువులు అక్కడికక్కడే మరణించగా 6 పశువులు బ్రతికి ఉన్నవి.అవన్నీ విచక్షణ రహితంగా తాళ్లతో కట్టబడి ఒకదానిపై ఒకటి కిక్కిరిసి బంధించబడి ఉన్నవి.వెంటనే చనిపోయిన 8 పశువులను వెటర్నరీ అసిస్టెంట్ పంచుల సమక్షంలో ప్రొసీజర్ అనుసరించి వాటిని వి ఆర్ కె పురం గ్రామ శివారులోని స్మశాన వాటికలో పూడ్చి పెట్టడం జరిగింది.బ్రతికి ఉన్న ఆరు పశువులను పట్టుబడిన ముగ్గురు వ్యక్తుల నుండి స్వాధీనపరుచుకొని పంచుల సమక్షంలో తగు చర్యల నిమిత్తం వాహనంతో పాటు పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి సేఫ్ కస్టడీ గురించి పశువులను గోశాలకు తరలించామని వీటి విలువ సుమారు రూ.60 వేల వరకు ఉంటుందని ఎస్సై తెలిపారు.

# ఉపాధి హామీ నిధుల దుర్వినియోగం

**కేటచ్చినా పనులకు కాకండ నిదులను ఇంతర పనులకు కేటాయింపు**

**జనసంచారం లేని ప్రాంతంలో నచ్చిన వ్యక్తుల వ్యవసాయ క్షేత్రాలకు సిసి రోడ్లు పోస్తున్న వైనం**

**పట్టించుకోని కార్యదర్శి, ఎ,ఈ**



**నర్సింహులపేట మే 25 (ప్రజా జ్యోతి):**
మహాత్మా గాంధీ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత సి.సి రోడ్లు, జన అవాస ప్రాంతాలలో వేయడానికి అనుమతులు మంజూరి చేయగా, రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలలో ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్లు గ్రామాలలో సిసి రోడ్లు ఎక్కడ అవసరం ఉన్నాయో గుర్తించి వాటి నిర్మాణానికి తీర్మాణాల కాఫీలను సంబంధిత పంచాయతీరాజ్ శాఖ మండల ఏ.ఈ,కి అందించడం జరిగింది. సి.సి రోడ్లకు సంబంధించిన ప్రొసీడింగ్ కాఫీ ఉత్తర్వులలో ఎక్కడైతే నిర్దేశించిన ప్రదేశంలో పని గుర్తించారో అక్కడే సీసీ రోడ్లు పోయాలనే నిబంధనలో స్పష్టంగా ఉన్న నిబంధనలకు పూర్తి విరుద్ధంగా మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో సి సి రోడ్ల కాంట్రాక్టర్లు నిబంధనలు తుంగలో తొక్కి తమకు కావలసిన వ్యక్తుల యొక్క ఇంటి ముందర వేయదం సోచనీయం. గ్రామంలో ఏ మూలన సిసి రోడ్ వర్క్ జరిగిన అక్కడ పని అసంపూర్తిగా వదిలేసి, కావలసిన వ్యక్తుల ఇండ్ల ముందర 20, 30 ఫిట్ల పొడవు సిసి రోడ్డు పోపించడం,జన సంచారం లేని ప్రాంతంలో తమకు కావాల్సిన వ్యక్తులకు ఉన్నటువంటి వ్యవసాయ క్షేత్రాలకు సి.సి రోడ్లు పోస్తూ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని గ్రామ ప్రజలు నిర్మోమాటంగానే నిలదీస్తున్నారు అయిన కుడ కాంట్రాక్టర్ల తీరు మరడం లేదు.కొన్ని రోడ్లకు ఇష్టానుసారంగా తీర్మానం లేకుండా అలాగే ఎక్కడ లేని విదంగా బి.టీ,రోడ్లకు సపోర్టుగా సి.సి రోడ్లు పోస్తూ, అధికార మరియు నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. ఎక్కడ అవసరం ఉన్నాయో అక్కడే సి.సి రోడ్లు పోయాలని ప్రజలు కోరుతున్నారు. ఇంత జరుగుతున్న కండ్లు ఉండి కూడా చూడలేని, కండ్లు లేని కభోదిలాగా,మండల కేంద్రంలో ఉన్నటువంటి పంచాయతీరాజ్ శాఖ ఏ.ఈ వ్యవహరిస్తున్నారని పని జరుగుతున్న ప్రదేశానికి స్వయంగా వెళ్లి పని జరుగుతున్న తీరుతెన్నులను పరిశీలించి తగు సూచనలు చేయాల్సిన సంబంధిత ఎ. ఈ, అటు వైపు కన్నెత్తి చూడకపోవడంలో ఆంతర్యం ఏమిటి, మాకిచ్చే కమిషన్, పర్సంటేజీలు వస్తే చాలనే రీతిగా సంబంధిత ఎ.ఈ వ్యవహరించడం,అధికార పార్టీ నాయకులకు వత్తాసూ పలకడం చూస్తే, ఎ. ఈ, కావాలనే ఈ పనుల విషయంలో సహకరిస్తున్నాడని, పలు అనుమానాలకు తావిస్తుంది. ఇకనైనా ఏ.ఈ ప్రొసీడింగ్ ఆర్డర్లో ఉన్న విధంగా సిసి రోడ్లు పోయించే విధంగా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# తెలంగాణ ఉద్యమకారుల సమస్యలకు సీఎం సానుకూలం

**తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయడంలో కోదండరాం ముందుండాలి**

**పాలకుర్తి మే 25/ ప్రజా జ్యోతి /**
తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పట్ల సీఎం రేవంత్ రెడ్డి సాను



కూలంగా ఉన్నారని ఎమ్మెల్సీ సియాసత్ పత్రిక ఎడిటర్ సీనియర్ జర్నలిస్ట్ అమీర్ అలీ ఖాన్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని శుభం ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక చైర్మన్ గోధుమల కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశనికి ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్, తెలంగాణ విఠల్, తెలంగాణ క్రాంతి దళ్ రాష్ట్ర అధ్యక్షులు పృధ్వి రాజ్ యాదవ్, డాక్టర్ కల్నాల్ మాచర్ల బిక్షపతి, టి యు జెఎసి సెక్రెటరీ జనరల్ తుమ్మల ప్రపుల్ రాంరెడ్డి, ఓయూ జెఏసి నాయకులు కంచర్ల బద్రి, కన్వీనర్ కృష్ణాలతా , తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు మోహన్ బైరాగి పాల్గొని మాట్లాడుతూ ఉద్యమకారులకు న్యాయ పోరాటంలో కోదండరాం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థుల పాత్ర చారిత్రాత్మకం ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలను సమన్వయం చేసితెలంగాణ ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకువెళ్లిన ఘనత తెలంగాణ విద్యార్థులదని తెలిపారు .ఉద్యమంలో ముందు వరుసలో ఉండి లాఠీలకు,తూటాలకు ఎదు రొడ్డి పోరాడింది, ప్రాణ త్యాగాలు చేసింది ఉద్యమకారులు, విద్యార్థు లేనని,ఉద్యమకారులు తెలంగాణ ప్రతి పల్లెను తట్టి లేపి,కొట్లాడి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించారని, తెలంగాణ ఉద్యమ చరిత్రలో త్యాగాలకు దక్కాల్సిన గుర్తింపు, గౌరవం దక్కలేదని తెలిపారు. చదువులను, ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణ అస్తిత్వం,ఆత్మగౌరం కోసం, పీడిత ప్రజల విముక్తి లక్ష్యంగా పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాదిస్తే, సాధించిన తెలంగాణలో ఉద్యమ ద్రోహులు అధికారంలోకి వచ్చి, ఉద్యమకారులను అణిచి వేసారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఉద్యమకారులే కీలకమని, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలిపారు. ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వాలని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల పై పెట్టిన కేసులు ఎత్తివేయాలనీ, కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రకటించిన 250 గజాల ఇంటి స్థలం తదితర న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.

**బయ్యారం, మే 25. ప్రజా జ్యోతి:**మహబూబాబాద్ జిల్లా బయ్యారం



మండలం గంధంపల్లి-కొత్తపేట గ్రామంలో సమ్మక్క-సారలమ్మ గుడి ప్రాంగణంలో ఆదివారం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సతీసమేతంగా హాజరై నూతన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు.అనంతరం గుడి పూజారి ఇమ్మడి సురేష్ స్వామి ద్వారా ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్య-లక్ష్మీ దంపతులకు నూతన పట్టు వస్త్రాలను సమర్పించారు.అనంతరం సింగారం-2 కాలనీలో జరుగుతున్న గ్రామ దేవత సవర్ లచ్చుమ్మ పండుగకు హాజరై దేవతను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా కాలనీవాసులు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ను, బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ని శాలువా తో ఘనంగా సన్మానించారు.వారితో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఉన్నారు...ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ జూలకంటి సీతారాంరెడ్డి, చెరుకుపల్లి నాగమణి నరసయ్య, వేల్పుల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గోపాల్, మాజీ వార్డు మెంబర్ చల్లా సురేష్,కారుబోతుల రామ్మూర్తి, కొలిపాక రవి, బానోతు రాజు, ఉదయ్, భద్రయ్య ధనసరి, పసుపులేటి సతీష్, ఉన్నా రామయ్య, నిమ్మగడ్డ శివ, సతీష్, పుల్లూరి బాలరాజు, మాతంగి ఉపేందర్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

**-ప్రభుత్వం చెప్పినట్టే దశల వారీగా నగదు జమ -లబ్ధిదారుల ఖాతాల్లోకి రూఫ్ లెవల్ నిర్మాణ నగదు జమ**

**-రూ. లక్ష చొప్పున రెండో విడత బిల్లుల మంజూరు-హర్షం వ్యక్తం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు**





**జనగామ జిల్లా ప్రతినిధి, మే 26 (ప్రజాజ్యోతి) :**
కూడు, గూడు, బట్ట ఒక మనిషి కనీస అవసరాలు. కానీ అవి కొందరికే దక్కుతున్నాయి. మరికొందరు పేదరికంలో మగ్గుతున్నారు. అటువంటి నిరుపేదలకు అండగా నిలబడి, వారికి నిలువ నీడ ఇవ్వాలన్న ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా జిల్లాలోని (12) మండలాల్లోని ఒక గ్రామాన్ని పైలట్ గ్రామంగా ఎంపిక చేసి, (716) మంది లబ్ధిదారులను అర్హులుగా గుర్తించారు. వారిలో (450) మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు చేపట్టగా, స్లాబ్ స్థాయి వరకు పూర్తైన (182) మంది లబ్ధిదారులకు లక్ష చొప్పున నగదు జమ కాగా, ఇటీవల రూఫ్ లెవల్ నిర్మాణం పూర్తి చేసిన (15) మంది లబ్ధిదారులకు రూ. లక్ష చొప్పున నగదు జమయ్యాయి. రాష్ట్రంలో పేదల సొంతింటి కల ఆశయాన్ని సాకారం చేసేందుకు గాను ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలో భాగంగా నిరుపేదలైన అర్హులకే ఇళ్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు అనుగుణంగా ప్రతి మండలంలోని ఒక గ్రామం చొప్పున గత జనవరి 26న ప్రభుత్వం ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిందన్నారు. బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయితే లక్ష రూపాయలు, రూఫ్ లెవల్ స్థాయి దాటిన తర్వాత లక్ష రూపాయలు, స్లాబ్ పూర్తయ్యాక రూ. 2 లక్షలు, మొత్తం పనులు పూర్తయ్యాక మిగిలిన లక్ష రూపాయలతో కలిపి ఇలా మొత్తం రూ. 5 లక్షలను ప్రభుత్వం లబ్ధిదారులకు చెల్లిస్తోందన్నారు. ఈ మేరకు మొదటి విడతలో ప్రభుత్వం బేస్మెంట్ వరకు పూర్తైన లబ్ధిదారులకు రూ. లక్ష చొప్పున నగదు వారి ఖాతాల్లో జమ చేసిందని, అలాగే ఇప్పుడు రెండో విడతలో భాగంగా గోడల స్థాయి వరకు నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారులకి నగదు వారి ఖాతాల్లో జమయ్యాయని, మిగిలిన వారికి కూడా రేపటి లోగా జమ అవుతాయని వెల్లడించారు.

**జిల్లాకు చెందిన పలువురు లబ్ధిదారుల వివరాలిలా ఉన్నాయి**

**చాలా ఆనందంగా ఉంది :** చింతకుంట్ల సరిత, కొత్తపల్లి గ్రామం, లింగాల ఘనపురం మండలం : తనకు పూరి గుడిసె ఉందని, ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇంటిని మంజూరు చేసిందని, బేస్మెంట్ పూర్తి కాగా రూ. లక్ష ఖాతాలోకి వచ్చాయని, రెండో విడత కింద స్లాబ్ నిర్మాణానికి రూ. లక్ష ఖాతాలో జమైందని పేర్కొంది. ఈ సందర్భంగా తనకు చాలా ఆనందంగా ఉందని తెలిపింది.

**ముఖ్యమంత్రి సారుకు ధన్యవాదాలు**: సింగారం రేణుక, కొత్తపల్లి గ్రామం, లింగాల ఘనపురం మండలం.
సొంత ఇల్లు లేక పెంకుటింట్లో ఉండేవాళ్ళం. ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నాను. బేస్మెంట్ స్థాయిలో రూ. లక్ష నగదు ఖాతాలో జమ కాగా, గోడలు, దర్వాజాలు, కిటికీలు, వెంటిలేటర్ల నిర్మాణానికి రెండో విడతగా రూ. లక్ష నగదు ఖాతాలో పడ్డాయని తెలిపింది. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అర్హులకు ఇళ్లు ఇస్తున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు.

**రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో రుణపడి ఉంటాం :** మాలోత్ మోహన్, ఎర్రకుంట తండా, జనగామ మండలం :?- మాది గూన పెంకుల ఇల్లు. వర్షాకాలంలో ఎంతో ఇబ్బంది పడేవాళ్లం. అటువంటి మా పాలిట వరంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేసింది. బేస్మెంట్ నిర్మాణంలో రూ. లక్ష నగదు ఖాతాలోకి వచ్చింది. గోడల స్థాయిలో రూ. లక్ష నగదు ఖాతాలో జమ కాగా, అధికారులు వచ్చి ఇంటి చిత్రం తీసుకున్నారు. ఇప్పుడు స్లాబ్ కోసం చెక్కలు కొడుతున్నారు. మాకు ఇళ్లు ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో రుణపడి ఉంటాం.

**మాకు ఇల్లు ఉందని గర్వంగా చెప్పుకుంటాం :** పోచంపల్లి శోభ, కొత్తపల్లి గ్రామం, లింగాల ఘనపురం మండలం : మాకు ఇల్లు లేదు. అద్దెకు ఉండేవాళ్ళం. నా భర్త మరణించాడు. ఇద్దరు ఆడపిల్లలు. సొంత ఇల్లు ఉంటే బాగుండని అనుకునేవాళ్లం. సీఎం సారు, పొంగులేటి సారు పుణ్యమా అని ఇల్లు వచ్చింది. ప్రభుత్వం జమ చేసిన మొదటి విడత రూ. లక్షతో బేస్మెంట్ నిర్మాణం పూర్తి కాగా, గోడలు కట్టి ఇంటి నిర్మాణాన్ని పైకి లేపినందుకు రెండో దశలో రూ. లక్ష నగదు ఖాతాలో జమయిందంది. మాటల్లో చెప్పలేనంత సంతోషంగా ఉంది. ఇప్పుడు మాకు కూడా సొంత ఇల్లు ఉందని గర్వంగా చెప్పుకుంటాం.

**మంత్రి పొంగులేటి కి కృతజ్ఞతలు :** పానుగంటి హేమలత, కొత్తపల్లి గ్రామం, లింగాల ఘనపురం మండలం : మాకు సొంతిల్లు లేక పూరి గుడిసెలో ఉండేవాళ్ళం. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఇల్లు మంజూరైంది. బేస్మెంట్ నిర్మాణంలో రూ. లక్ష నగదు ఖాతాలో పడింది. గోడల నిర్మాణానికి రెండో దశ కింద రూ. లక్ష నగదు ఖాతాలో వచ్చింది. నా సొంతింటి కల సాకారం చేసిన మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు.



## స్టేషన్ లో ప్రతి ఒక్కరు డ్యూటీలను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి

**- మామునూరు ఏసిపి ఎన్. వెంకటేష్**

**పర్వతగిరి, మే 25 (ప్రజాజ్యోతి):**
మామునూరు నూతన ఏసిపి గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా మామునూరు ఏసిపి ఎన్. వెంకటేష్ పర్వతగిరి పోలీస్ స్టేషన్ ని సందర్శించారు. ఈ సందర్భంగా చుట్టూ పరిసరాలను పరిశీలించి, పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి ఎవరెవరు ఏమేం డ్యూటీ చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్లో ప్రతి ఒక్కరు వారికి కేటాయించిన డ్యూటీలను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని చెప్పారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సిబ్బంది అందరితో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి సిఐ బి. రాజగోపాల్, పర్వతగిరి ఎస్సై బి. ప్రవీణ్, ప్రొబేషనరీ ఎస్ఐ బి స్వాతి. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## లిఅన్ని వసతులు ఉన్నప్పటికీ నియోజకవర్గ రైతులను హరిగోస పెడుతున్న అధికారులు ప్రజాప్రతినిధులు

**చెన్నారావుపేట మే25( ప్రజా జ్యోతి):**



నర్సంపేట నియోజకవర్గంలో రైతులను దృష్టిలో పెట్టుకొని గత ప్రభుత్వం అన్ని మండలలలో మండలానికి ఒక్కంటికి 5వేల మెట్రిక్ టన్నుల గోదాములను ముఖ్యమంత్రి ని మెప్పించి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీసుకురావడం జరిగింది. వినియోగంలో ఉన్నప్పటికిని ఇప్పటి ప్రభుత్వం మరియు అధికారులు రైతుల పాలిట శాపంగా మారిన పరస్థితి నిన్నటి వరకు గోదాములలో ఒక్క బస్తా దిగలేదు ఒక్క గోదామాను కూడా అలాట్ చెయ్యలేదు. నియోజకవర్గంలోప్రైవేటు గోదామాలు 60,000 మెట్రిక్ టన్నులు ఎస్ డబ్ల్యూ సి 20,000 మెట్రిక్ టన్నులు %ఉ%ప్రభుత్వ గోదాములు 49000 మెట్రిక్ టన్నులు మొత్తం సుమారుగా లక్ష ఇరవై తొమ్మిది వేల మెట్రిక్ టన్నులు నియోజకవర్గంలో ఉన్నాయి వసతులు లేవు కాంటలు కాక మరియు కాంటాలు అయినవి గోదామాలు అలాట్మెంట్ చేయక రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. రైతుల గోస డిఎం సివిల్ సప్లై, డి సి ఓ, డి ఎస్ సి ఓ, డీఎంవో మార్కెటింగ్ శాఖ, జాయింట్ కలెక్టర్ మరియు ఎమ్మెల్యే కు కనబడుట లేదా సివిల్ సప్లై అధికారుల నిర్లక్ష్యంతో మార్కెట్ కమిటీ గోదామాలలో డిస్పోజల్ ఓల్డ్ గన్ని, ఎస్ డబ్ల్యూ సికి చెందిన బియ్యం మార్కెట్ బ కమిటీ గోదామలలలో 5000 మెట్రిక్ టన్నులు మరియు 2500 మెట్రిక్ టన్నులు దానిలో బేల్స్ %ఉ% గన్నీసు ఉంచడం జరిగింది. చెన్నారావుపేట రైతుల సహకార సంఘం ఆధ్వర్యంలో మూడు గోదములు ఉన్నా కూడా రైతుల కోసం టార్పిన్ పరదాలు కొనడానికి డబ్బులు లేవు కానీ స్థానిక ఎమ్మెల్యే కాంట్రాక్ట్ వర్కులకు వచ్చిన వేకిళ్ళకు డిజిల్ పోయడానికి మాత్రం ఆదాయం ఉంటది చెన్నారావుపేట బంకులో స్థానిక ఎమ్మెల్యేగా ద్వారా దాదాపు అరకూటి డీజిల్ పోయడం జరిగింది దాని రికవరీ చేయడానికి రైతులు చెన్నారావుపేట రైతులు స్థానిక ఎమ్మెల్యేను నిలదీయడానికి చెన్నారావుపేట సహకార రైతులు ముందుంటున్నారు.

## ప్రతి గ్రామంలో ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలి..!

**-ఎంసీపీఐయు పార్టీ మండల కార్యదర్శి ఎం.డి.ఇస్మాయిల్**

**సంగెం,మే25(ప్రజాజ్యోతి):** మండలంలోని ప్రతి గ్రామంలో ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలని ఎంసీపీఐయు పార్టీ మండల కార్యదర్శి కామ్రేడ్ ఎండి ఇస్మాయిల్ ఒక ప్రకటనలో కోరారు. అదేవిధంగా రానున్న వానాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజల ప్రాణాలు కాపాడాలని, గ్రామాల్లోని ఆరోగ్య కేంద్రాలలో వ్యాధులకు సరిపడా మెడిసిన్ ఉంచాలని తెలిపారు. ఆరోగ్య కేంద్రాలలో ఆశ వర్కర్లు,ఏఎన్ఎంలు కాకుండా ప్రతి ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లను నియమించాలని అన్నారు. ఒకపక్క కరోనతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నప్పటికీ ప్రభుత్వం వెంటనే గ్రామాలలో హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యం అందిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నదని అన్నారు. పేద ప్రజలకు ఏ జబ్బు వచ్చినా ప్రైవేటు హాస్పిటల్ కు వెళ్తూ సంపాదించిన డబ్బంతా ప్రైవేటు హాస్పిటల్ కు పెడుతున్నారని ఆరోగ్య శ్రీ ఉన్నప్పటికీ కూడా కొన్ని హాస్పటల్లో వాటిని అమలు చేయలేకపోతున్నాయని అందుకే గ్రామాల్లో ఉండబడిన ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లను ఏర్పాటు చేసి రానున్న వానకాలం సీజన్ల నుండి ప్రజలను కాపాడాలని ఇందుకోసం ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్ ఉండే విధంగా చూడాలని అన్నారు. అంతేకాకుండా మండలాల్లో ఉండబడిన ప్రభుత్వ హాస్పిటల్ లో ఎక్కువ శాతం డాక్టర్లను కేటాయించి మండలానికి ఉండబడిన జనాభా ప్రకారం ఆసుపత్రి గదులను ఎక్కువగా పెంచి ప్రజలకు అన్ని సౌకర్యాలు అందించాలని రానున్న కరోనా వ్యాధుల నుండి పేద ప్రజలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# పుణ్యక్షేత్రంలో పుష్కర స్నానం

## కాళేశ్వరంలో రాష్ట్ర గవర్నర్ దంపతులు ప్రత్యేక పూజలు





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 25 (ప్రజా జ్యోతి):** ఆదివారం సరస్వతి ఘాట్ త్రివేణి సంఘమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దంపతులు పుష్కర స్నానమాచరించి శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామినిదర్శించుకుని ప్రత్యేక పూజలునిర్వహించారు. అనంతరం సరస్వతి ఏక శిలా విగ్రహాన్ని దర్శించుకున్నారు.హైదరాబాద్ నుండి ఉదయం 11.02 గంటలకు హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం చేరుకున్న గవర్నర్ దంపతులకు రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే పుష్ప గుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. పుష్కర స్నానానంతరం గవర్నర్ దంపతులు శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న గవర్నర్ దంపతులకు దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకట్ రావు స్వాగతం పలికారు. ఆలయ పూజారులు పరివట్టం, పూర్ణ కుంభం, మంగళ వాయిద్యాలతో స్వాగతం తెలిపారు.గవర్నర్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజారులు గవర్నర్ దంపతులకు ఆశీర్వచనం అందించి, శ్వేత వస్త్రం, లడ్డు ప్రసాదం, చక్కెర పొంగలి మరియు అమ్మవారి జ్ఞాపికను బహుకరించారు.ఈ సందర్భంగా.రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుప్రతి రోజు సాయంత్రం నిర్వహిస్తున్న సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమాన్ని వివరించారు.పుష్కర ఏర్పాట్లను గవర్నర్ పరిశీలించి అధికారులను అభినందించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేసిన ఏర్పాట్లు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ గత 11 రోజుల నుండి పుష్కరాలు వైభవంగా జరుగుతున్నాయని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలు పుష్కర స్నానాలు ఆచరించాలని ఈ సందర్భంగా గవర్నర్ సూచించారు.







# తడిసిన వరి ధాన్యాన్ని మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

**-రైతులెవరూ ఆందోళన చెందొద్దని సూచించిన --భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.**



**గణపురం ప్రజాజ్యోతి మే 25:** భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం చెల్పూర్, గొల్లపల్లి, బస్వరాజుపల్లి గ్రామాలల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని సివిల్ సప్లై అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్సార్.అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సివిల్ సప్లై, పోలీస్, మిల్లర్ల యజమానులు, లారీ ట్రాన్స్పోర్ట్ యజమానులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే.రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని సెంటర్లకు అవసరమైన లారీలను ఏర్పాటు చేయాలని ట్రాన్స్పోర్ట్ యజమానులకు ఎమ్మెల్యే సూచన.మిల్లర్లు సన్న వడ్లను దింపుకునేలా అధికారులు మానిటరింగ్ చేయాలన్న ఎమ్మెల్యే.మాయిశ్చర్(తేమ)తో సంబంధం లేకుండా మిల్లర్లను వడ్లను దింపుకోవాలని ఆదేశించిన ఎమ్మెల్యే.హన్మకొండ, పెద్దపల్లి జిల్లాల పరిధిలోని మిల్లర్లు ఇక్కడి(భూపాలపల్లి)వడ్లను దిగుమతి చేసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని రెండు జిల్లాల కలెక్టర్లను ఫోన్ లైన్లో కోరిన ఎమ్మెల్యే..

# కోటగుళ్లలో పూజలు నిర్వహించిన స్టేట్ డిప్యూటీ

## డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూటర్



**గణపురం ప్రజాజ్యోతి మే 25:** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం స్టేట్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూటర్ ఏం సత్యనారాయణ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి గణపతి నందీశ్వరుడు గణపేశ్వరునికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూల మాలలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ కోటగుళ్లను సందర్శించడం ఎంతో ఆనందంగా ఉందని ఆలయ శిల్ప సంపద ఎంతో అద్భుతమని కొనియాడారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- ఆనందడోలికల మధ్య సిల్వర్ జూబ్లీ వేడుకలు**

**- 25 సంవత్సరాల తరువాత కలుసుకున్న మిత్ర బృందం**



**వరంగల్ సిటీ, మే25 (ప్రజాజ్యోతి):** నగరంలోని కరీమాబాద్ బొమ్మల గుడి జంక్షన్ లోని సరస్వతి ఉన్నత పాఠశాలలో 1999- 2000 పదవ తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం(సిల్వర్ జూబ్లీ)ను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యా పాఠాలు నేర్పిన గురువులు ప్రభాకర్ రెడ్డి, అశోక్, ప్రీతి, సుగుణ, ఉప్పలయ్య, మధుసూదన్, లక్ష్మీ, స్వరూప రాణి, శివ నాగ కుమార్, సుభాష్ లను ఘనంగా సన్మానించారు. 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్ర బృందం ఎంతో ఆనందంగా ఆత్మీయంగా అందరినీ పలకరించుకొని ఆటపాటలతో ఆనందంగా గడిపారు. పాఠశాల అభివృద్ధికి మా యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని తెలియజేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వీణవంక కిరణ్ కుమార్, రవ్వల ప్రభాకర్, శ్రీపాద శ్యాంసుందర్, డి కవిత, పి కౌసల్య, కృష్ణవేణి, వి స్వప్న, ప్రవీణ్, శ్రీలత, కే విజయలక్ష్మి, రాజేష్, సురేష్, నాగరాజు, రత్నాకర్, రామకృష్ణ, డి స్వప్న, స్వప్న కుమారి, స్వాతి, అనిల్, సంతోష్, శివయ్య, పద్మ, వాసవి, స్వాతి, శ్రీనివాస్, నవత, టి రజిత, టి స్వప్న, శ్రీదేవి, రజిని నాగమణి, సుజాత, సుమలత, సమతా, భావన, స్కూలు అటెండర్ పారిజాతం తదితరులు పాల్గొన్నారు.

# 'మెకానిక్' లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**వరంగల్ సిటీ, మే25 (ప్రజాజ్యోతి):** టూ వీలర్ మెకానిక్ లకు ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఆల్ టూ వీలర్స్ మెకానిక్స్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు తోడేటి బాబు అన్నారు. ఆదివారం నగరంలోని రంగశాయిపేట గవిచర్ల క్రాస్ రోడ్ లో గల ఓ కన్వెన్షన్ హాల్లో మెకానిక్స్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎండి జాఫర్ సారథ్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు తోడేటి బాబు మాట్లాడుతూ టూ వీలర్ మెకానిక్ లు చాలీచాలని ఆదాయంతో కుటుంబాలను పోషించుకోలేక దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారని అన్నారు. వృత్తిలో భాగంగా ఆయిల్, గ్రీస్, పెట్రోల్ పొగవలన త్వరగా అనారోగ్యాల పాలై ఖరీదైన వైద్యం చేయించుకునే స్థితిలో లేక మెకానిక్ అవస్థలు పడుతున్నారు. వృద్ధాప్యం వచ్చిన తర్వాత ఏ పని చెయ్యాలో తెలియక కుటుంబం పోషించలేక వేదన కృంగిపోతున్నామని అన్నారు. ప్రభుత్వం వృద్ధాప్య మెకానిక్ లకు పదివేల పింఛన్ ఇప్పించాలని కోరారు. ఆటో మొబైల్ స్పేర్ పార్ట్స్ పై సెస్ పన్ను 3 శాతం విధించి మెకానిక్ ల సంక్షేమం కోసం ఉపయోగించాలన్నారు . ఎండి జాఫర్ మాట్లాడుతూ టూ మెకానిక్ షాపునకు ఉచితంగా విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలి. సెస్ పన్ను ద్వారా సమకూరిన ఆదాయంతో మెకానిక్ కు ప్రత్యేక సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. పని చేసే ప్రతి మెకానిక్ కు కనీస వేతనాల చట్టం తీసుకురావాలని కోరారు. హైదరాబాద్లో మెకానిక్ ల వృత్తి విద్యా కోసం శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలి. దీని కోసం ఒక ఎకరం స్థలం కేటాయించి ప్రభుత్వం ద్వారా ఒక భవనాన్ని నిర్మించి ఇవ్వాలి. కొత్త టెక్నాలజీతో వచ్చే వాహనాలను కంపూటర్ ద్వారా రిపేర్ చేయుటకు మెకానిక్ కు ప్రత్యేక శిక్షణ ఇప్పించాలి. మెకానిక్ షాపుల ఏర్పాటు చేసుకోవడానికి మెకానిక్ లకు సబ్సిడీ రుణాలు అందించి ఆదుకోవాలి. ప్రతి మండల కేంద్రంలో మెకానిక్ కోసం కమ్యూనిటీ హాల్ నిర్మించాలి. ప్రతి జిల్లాల్లో, మండలాలలో టూవీలర్ మెకానిక్ కోసం "ఆటోనగర్" ఏర్పాటు చేయాలి. నిరక్షరాస్యత, పేదరికంలో మగ్గుతున్నవారే మెకానిక్ లుగా మారుతున్నారు. కాబట్టి విద్యార్హతతో సంబంధం లేకుండా ఆధార్ తో మెకానిక్లకు డ్రైవింగ్ లైసెన్స్ మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జిల్లా మరియు మండలాల ప్రెసిడెంట్లు మరియు సెక్రెటరీలు, బాడీమెంబర్స్, మెకానిక్ సోదరులు మరియు సర్వో ఆయిల్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ' బలగం ' అంజన్న కన్నుమూత



**వరంగల్ సిటీ, మే25(ప్రజాజ్యోతి)::** ప్రముఖ రంగస్థల కళాకారుడు, బలగం సినిమా నటుడు అంజన్న (జీవీ బాబు) కన్నుమూశారు. వరంగల్ నగరంలోని రామన్నపేట ప్రాంతానికి చెందిన బాబు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ లో చికిత్సపొందుతూ ఆదివారం మృతి చెందారు. కమెడియన్ వేణు యెల్దండి దర్శకత్వం, దిల్ రాజు ప్రొడక్షన్ వచ్చిన సినిమాలో జీవి బాబు హీరో ప్రియదర్శి తాతగా నటించి ఆకట్టుకున్నారు. గత కొన్ని రోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఓ ప్రైవేట్ హస్పిటల్ లో డయాలాసిస్ పొందుతున్నారు. ఈ మధ్యే బలగం డైరెక్టర్ వేణు యెల్దండి, హీరో ప్రియదర్శి జీవీ బాబు వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందించారు. బలగం చిత్ర బృందంలోని సభ్యులు బాలు కాయితి, ఆకునూరి దేవయ్య, బలగం కొమురమ్మలు ఆస్పత్రికి వెళ్లి పరామర్శించి వారికి ధైర్యం చెప్పి వచ్చారు. వేణు జీవీ బాబు సతీ మణితో ఫోన్లో మాట్లాడి ఓదార్చారు. జీవీ బాబుకు అండగా ఉంటామని హమీ ఇచ్చారు. ఇంతలోనే అంజన్న మరణించడం బాధాకరమని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని డైరెక్టర్ వేణు యెల్దండి పేర్కొన్నారు. హీరో ప్రియదర్శి జీవీ బాబు మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. అంజన్న రంగస్థల నటుడు.. బలగం సినిమా తర్వాత రజకార్ మూవీలో కూడా నటించారు. మొత్తం 20 సినిమాలకు పైగా నటించిన జీవీ బాబు.. బలగం చిత్రంతో గుర్తింపు పొందారు. జీవీ బాబు మృతితో నగరంలోని చాలామంది ప్రముఖులు ఆయనకు సంతాపం ప్రకటించారు.

# ప్రశాంతంగా గ్రామ పాలన అధికారి పరీక్ష

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**198మంది గాను 187 మంది అభ్యర్థులకు హాజరు**



**వరంగల్ జిల్లా కలెక్టరేట్, మే : 25 (ప్రజా జ్యోతి) :** గ్రామ పాలన అధికారి రాత పరీక్ష 2025 ఆదివారం ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. వరంగల్జిల్లాకు సంబంధించి వరంగల్ నగరంలోని ఇస్లామియ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 198 అభ్యర్థులకు గాను 187 మంది అభ్యర్థులు హాజరై పరీక్ష రాశారు. 12 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్ష నిర్వహించిన ఇస్లామియా కళాశాల జిల్లా కలెక్టర్ సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇంతకు ముందు రెవెన్యూ శాఖలో పని చేసిన వీఆర్వో లు, వీఆర్ఏ లు గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్షను రాశారు. కలెక్టర్ వెంట ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, కలెక్టరేట్ ఏవో సత్య ప్రసాద్, తహసీల్దారు ఇక్బాల్, చీఫ్ సూపరింటెండెంట్ తదితరులుపాల్గొన్నారు.

# మోడీ పాలన దేశానికి అత్యంత ప్రమాదకరం

**- రాజకీయ తరగతులు ప్రారంభంలో - సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**



**మరిపెడ,మే25(ప్రజాజ్యోతి):** నియంత పాలన కొనసాగిస్తున్న నరేంద్ర మోడీ ఈ దేశానికి అత్యంత ప్రమాదకరంగా తయారయ్యారని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు.ఆదివారం మహబూబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో ఐదు రోజులపాటు జరగనున్న రాజకీయ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు.అంతకుముందు అరుణ ప్రతాకాన్ని ఆయన ఆవిష్కరించారు.అమరవీరులకు జోహార్లు అర్పించారు.అనంతరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య అధ్యక్షతన ప్రారంభమైన సభకు సాదుల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ సౌరభామ అధికారాన్ని నియంతృతంగా ప్రధాని నరేంద్ర మోడీ వాడుకుంటున్నారని విమర్శించారు. బిజెపి ఆర్ఎస్ఎస్ కనుసైగల్లో దేశ ప్రజలను రెచ్చగొట్టే విధంగా ఉధృత వాతావరణాన్ని నెలకొల్పుతు న్నారనిఆరోపించారు. ప్రజాస్వామ్యహితంగానే మతోన్మాద పాసింజమును అడ్డం పెట్టుకొని ఎన్నికలు,పార్లమెంటు వ్యవస్థలో మతఉన్మాదాన్ని రెచ్చగొడుతున్నారని విమర్శించారు. పాకిస్తాన్.యుద్ధం చేయడం హిందు వాదులు మోడీని బలపరిచిన,చివరికి అమెరికా అధ్యక్షుడు ట్రంఫ్ చెప్పినంకనే మోడీ యుద్ధం ఆపారన్నారు.370 ఆర్టికల్ రద్దుపర్చిన నేపథ్యంలో దేశంలో తలెత్తిన విభేదాలను పరిష్కరించలేక యుద్ధం వాతావరణాన్ని ఉరికొల్పడం కుట్ర దాగిందన్నారు.పహెల్గాం దేశ పౌరులపై దాడి చేసిన ఉగ్రవాదులను పట్టుకోలేక పోయారని దేశం మొత్తం కోడై కూత కూస్తున్న నరేంద్ర మోడీ చెప్పు చేతుల్లో కొనసాగుతున్న కార్పొరేట్ మీడియా ఎక్కడ కూడా ప్రచారం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రచార సాధనాలను తన గుప్పెట్లో పెట్టుకొని నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేతిలో మోకరిల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అంతేగాక భారతదేశంలో పౌరులుగా ఉన్న మావోయిస్టులను వందలాది మందిని పొట్టన పెట్టుకుంటున్నారని పేర్కొన్నారు, ఈ దేశ హెూం శాఖామంత్రి 2026 మార్చి 31 నాటికి మావోయిస్టులను లేకుండా అంతమందిస్తామని జెడ్ లైన్ పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ఈ దేశంలో సమస్యలను తీర్చలేక ఆర్థిక అసమాన తలను పరిష్కరించకుండా భూ పంపిణీ పరిష్కారం కాకుండా, బడా పెట్టుబడిదారీ విధానాన్ని వ్యవస్థను పెంచి పోషిస్తూ వారు చెప్పిన విధంగా నరేంద్ర మోడీ మోకరిల్లుతున్నారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గత ఎన్నికల్లో 420 హామీలు,ఆర్ గ్యారంటీలు ప్రజలకు ఇచ్చి నేటికీ అమలు చేయకుండా నిధుల కొరత పేరుతో పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు.ఇప్పటికైనా హామీలను అమలు చేయాలని లేకుంటే ప్రభుత్వంపై ప్రజా పోరాటాలు తప్పవని హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర సంక్షోభంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అక్క తమ్ముడు లేఖ పేరుతో కొత్త నాటకానికి తెర లేపారని, ఆ లెటర్ ముందు పెట్టి కుటుంబ పాలనలో పోగు చేసుకున్న సంపాదన బయటకు రాకుండా నాటకం ఆడుతున్నట్లుగా సాదుల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష హెూదాలో ఉన్న పార్టీలు ప్రజల కోసం పనిచేయాలి తప్ప వ్యక్తిగత విమర్శలతో కుటుంబ తగాదాలతో రాష్ట్ర రాజకీయాలను భ్రష్టు పట్టించవద్దని హితవు పలికారు. ఇంకా ఈ సభలో సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, గుణగంటి రాజన్న, అలవాల వీరయ్య,ఆకుల రాజు,కుంట ఉపేందర్,మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్,బాణాల రాజన్న,జిన్నా లచ్చయ్య,బోడపట్ల రాజశేఖర్,కొండ ఉప్పలయ్య,కందాల రమేష్,దొంతు మమత,షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనము



**టేకుమట్ల మే 25 ప్రజాజ్యోతి న్యూస్:** భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1999–2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు అమ్మ గార్డెన్లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తమకు పాఠాలు నేర్పిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు మేళ,తాళాలు, చప్పుళ్లతో సాంప్రదాయ పద్ధతిలో సభా స్థలానికి ఆహ్వానించారు. ఉపాధ్యాయులకు పుష్ప గుచ్చాలు అందజేస్తూ వేదిక పైకి సగౌరవంగా తీసుకెళ్లారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇలా మమ్ములను గుర్తు ఉంచుకొని మీరు చూపించిన గౌరవం, ప్రేమ ఎప్పటికీ మర్చిపోలేము ఆ రోజు మీరు చేసిన అల్లరి చేష్టలు ఇప్పటికీ మాకు గుర్తుకొస్తున్నాయి మీరు అందరూ జీవితంలో స్థిరపడినందుకు గురువులు గా మాకు చాలా సంతోషంగా ఉందన్నారు.స్నేహితులందరూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒక శిల్పి బండ రాయిని ఉలితో చెక్కి శిల్పంగా తయారు చేసినట్టుగా ఆరోజు మా గురువులు క్రమశిక్షణ విద్య బోధనలతో నేర్పిన పాఠాలే ఈరోజు మీ మందరము స్థిరపడ్డాము అని ఉపాధ్యాయులను విద్యార్థులు కొనియాడారు.అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలు మెమొంటోలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి,లక్ష్మీ నరసయ్య, బాబురావు, మహేందర్,గణపతి తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాలుగోన్నారు.

# బలగం సినిమా నటుడు

**-గుడి బోయిన బాబు మృతి.-కళారంగానికి తీరని లోటు.**

**శోకసముద్రంలో మునిగిన రాయపర్తి.**



రాయపర్తి ,మే 25 ,ప్రజా జ్యోతి:రాయపర్తి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ కళాకారులు స్టేజి నటులు బలగం సినిమా నటుడు గుడిబోయిన బాబు మృతి కళారంగానికి తీరని లోటు అని మండల గ్రామాల ప్రజలు అతని మృతికి సంతాపం వ్యక్తం చేస్తున్నారు. గుడి బోయిన బాబు రాయపర్తి మండల కేంద్రంలో వీరలక్ష్మి బివెంకటయ్య దంపతులకు ఒక్కగానొక్క కొడుకు. 1969 సంవత్సరం వరకు హెచ్ ఎస్ సి రాయపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొంత కాలం మత్స్యకార వృత్తి చేపట్టి అనంతరం వరంగల్ ఐటిఐ లోసాంకేతిక విద్యను అభ్యసించి టీవీ మెకానిక్ గా స్థిరపడి అనంతరం సొంతంగా టీవీ ఇన్స్టిట్యూట్ పెట్టుకున్నాడు. ఎంతోమంది విద్యార్థులకు సాంకేతిక పరమైన శిక్షణను అందించి వృత్తి విద్యను నేర్పారు. ఊరు ఉమ్మడి బతుకులు ,వరకట్నం లాంటి ఎన్నో స్టేజి నాటకాలు వేసి ప్రజలను ఆకట్టుకున్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి 01 గంటకు ఆయన స్వర్గస్తులు అయినారని కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ క్రమంలో ఆయన కళామతల్లికి ముద్దుబిడ్డగా ఎన్నో నాటకాలను ప్రదర్శించి జిల్లా రాష్ట్ర స్థాయిలో అనేక బహుమతులు అందుకున్నాడు అన్నారు. పలు చిత్రాలలో సహాయ నటుడుగా నటించి శభాష్ అనిపించుకున్నాడు .ఈ మధ్యలో వచ్చిన బలగం సినిమాలో ముఖ్య భూమిక కృషించాడు. ఇతన్ని మృతి తోరాయపర్తి మండలం గొల్లుమంది ఒక మంచి నటుడిని పోయినందుకు ప్రజలు తమ ప్రచారాన్ని వ్యక్తం చేస్తున్నారు వారికి మా కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని అందించి ప్రభుత్వం నిరుపేద కుటుంబాలు జన్మించిన బాబుకు ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నారు.

## షార్ట్ సర్క్యూట్తో విద్యుత్ మీటర్లు ఫ్రిడ్జ్ ఫ్యాన్లు దగ్ధం

**వర్ధన్నపేట, మే 25 (ప్రజా జ్యోతి):** వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో విద్యుత్షార్ట్ సర్క్యూట్ గృహ వినియోగదారులకు నష్టం సంభవించింది. ప్రమాదవశాత్తుఅనుకోని షార్ట్ సర్క్యూట్ తో ఇంట్లో ఉన్న వస్తువులు కాలిపోయి వాళ్ళ కుటుంబాలకు చెందిన ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. గృహంలో ఉన్న ఫ్రిడ్జ్, కూలర్, ఫ్యాన్ మీటర్లు తదితర సామాన్లు దగ్ధమై లబోదిబోమంటున్నారు. ఇల్లందగ్రామం లోని గాంధీ సెంటర్ నుంచి మజీద్ వీధిలో ఈ ఘటన చోటుచేసుకుంది బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం 11 కెవి లైన్ తెగి గృహాలకు ఉపయోగించే విద్యుత్ లైన్ పై పడటం తో విద్యుత్ ఎక్కువ సరఫరా కాగా ఇంట్లోని గృహోపకరణాలు దగ్ధమయ్యాయి. ఇంట్లో కరెంట్ మీటర్ ,ఫ్రిజ్, ఫ్యాన్లు తదితర సామాన్లు కాలిపోయి భారీగా ఆస్తి నష్టం సంబవించినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.



## బాసటగా నిలిచిన సనాతన హిందూ సేవా సమితి

**వరంగల్ సిటీ, మే25(ప్రజాజ్యోతి):** ఎటువంటి ఆదరణ లేకుండా ఆరోగ్య మరియు ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న రెండు కుటుంబాలకు సనాతన హిందూ సేవా సమితి బాధ్యులు బాసటగా నిలిచారు. నగరంలోని ఎస్ ఎస్ ఆర్ తోట ప్రాంతానికి చెందిన వృద్ధురాలు గుండేటి లక్ష్మి మరియు ఉర్సు ప్రాంతానికి చెందిన అంకం ఉష కుటుంబానికి ఆదివారం గ్రూప్ నుండి రెండు నెలలకు సరిపడా బియ్యం మరియు నిత్యావసరాలు అందించారు. ఇది సనాతన హిందూ సేవా సమితి గ్రూప్ నుండి 69 వ సేవా కార్యక్రమం అని గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్ అన్నారు. కార్యక్రమంలో నగేష్ తో పాటు గ్రూప్ సభ్యులు నోముల మహేష్ బాబు, కందికొండ మోహన్, ఆవునూరి కుమారస్వామి, పారిజాతం సంతోష్ కుమార్, దీకొండ అమర్నాథ్, బదుగు రాము, వల్లాల రాకేష్, ఆడెపు రాకేష్, బైరిశెట్టి కార్తీక్, ఆవునూరి రాజు, మేకల శశికాంత్, పడకంటి రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రశాంతంగా గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్ష

### 11 మంది గైర్హాజరు

### పరీక్ష తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 25, ప్రజా జ్యోతి:** గ్రామ పాలన ఆఫీసర్స్ టెస్ట్ 2025 ఆదివారం ప్రశాంతంగా జరిగింది. జిల్లాకు సంబంధించి హనుమకొండలోని సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ లో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రంలో 133 అభ్యర్థులకు గాను 122 మంది అభ్యర్థులు హాజరై పరీక్ష రాశారు. 11 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్ష నిర్వహించిన సెయింట్ పీటర్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సందర్శించారు. పరీక్ష జరుగుతున్న తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇంతకుముందు రెవెన్యూ శాఖలో పనిచేసిన వీఆర్వోలు, వీఆర్ఏలు గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్షను రాశారు.కలెక్టర్ వెంట అర్డిఓ డాక్టర్ కె.నారాయణ, కలెక్టరేట్ ఏవో గౌరీశంకర్, చీఫ్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.





## ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి నీ దర్శించుకున్న సమాచార హక్కు చట్టం కమిషనర్

**ఐనవోలు ,మే 25 (ప్రజా జ్యోతి):** ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన సమాచార హక్కు చట్టం కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి దంపతులు వారి కుటుంబ సభ్యులు. వారిని దేవాలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు స్వాగతం పలికి, శ్రీ స్వామి వారి దర్శనం అనంతరం స్వామి వారి శేష వస్త్రములతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగినదని దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు..



## విద్యుత్ వైర్లు తగిలి పాడి గేదె మృతి.. అధికారులు నిర్లక్ష్యం

### - జీవనోపాధి కోల్పోయిన నిరుపేద కుటుంబం

**పర్వతగిరి, మే 25 (ప్రజాజ్యోతి):** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం తో ఒక నిరుపేద కుటుంబం జీవనోపాధి కోల్పోయిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామానికి చెందిన ఇదిగాని యాకలక్ష్మి పాలు అమ్ముకం, వ్యవసాయ కూలీగా జీవనోపాది పొందుతుంది, ఎప్పటిలాగనే తన పాడి గేదె ను మేత కోసం పొలాల్లో మేపుతున్న క్రమంలో కూలిపోయిన విద్యుత్ స్థంభం తీగలకు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది, ఇదే ప్రాంతంలో గత సంవత్సరం కూడా పాడి గేదె మృతి చెందిన కూడా విద్యుత్ సిబ్బంది మేలుకొనకపోవడం వల్ల



మరో మూగ జీవి మృత్యువాత పడింది, జీవనాధారం కోల్పోయిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకొన్నారు.

## రైతు భరోసా ఎన్ని ఎకరాల వరకు ఇస్తారో స్పష్టం చేయాలి

### - బి విజయసారథి సిపిఐ జిల్లా కార్యదర్శి

**మరిపెడ,మే25(ప్రజాజ్యోతి):** రైతు భరోసా పథకం ఎన్ని ఎకరాల రైతులకు ఇస్తారో తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేయాల్సిన అవసరం ఉన్నదని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి డిమాండ్ చేశారు.సిపిఐ మరిపెడ మండల ఐదవ మహాసభ ఒంటికొమ్ము లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్ లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అరుణ పతాకాన్ని ఎగరవేయగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న విజయ సారధి మాట్లాడుతూ.. రబి సీజన్ అయిపోయి ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాబోతున్న ఇప్పటికీ నాలుగు ఎకరాల లోపు రైతాంగానికి రైతు భరోసా అందించారని మిగతా రైతుల పరిస్థితి ఏంటో,ఎన్ని ఎకరాల వరకు ఇస్తారో స్పష్టమైన విధానాన్ని ప్రకటించటక పోవడంతో రైతుల్లో గందరగోళ పరిస్థితి ఏర్పడ్డదని అన్నారు.కొత్త రేషన్ కార్డ్స్ జారీ ప్రక్రియ, అర్హత గల వృద్ధులు,వితంతువులు,వికలాంగులకు కొత్తగా పెన్షన్ లు అందించాలని, ఇందిరమ్మ ఇళ్లలో ఉన్న గందరగోళాన్ని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.మండల




కార్యదర్శిగా మారగాని బాలకృష్ణను, సహాయ కార్యదర్శిగా అబ్దుల్ రషీద్ ను మరో ఏడుగురితో నూతన మండల సమితిని మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కరణం రాజన్న,మల్లెపాకయాకన్న,పగిళ్ళఅంజయ్య అక్కినపల్లి రాములు, పాక వెంకన్న,తిప్పర్తి సైదులు,పానుబోతు వెంకన్న,మధు,లింగయ్య,రేగ నరసయ్య,గంట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**భీమదేవరపల్లి మే 25 ప్రజా జ్యోతి...** మాణిక్య పూర్ గ్రామంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ సెకండియర్ పాఠశాల లో మూడు గ్రామాలలో నుండి ఈ పాఠశాలలో విద్యార్థులుగా చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది.జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదో తరగతి (2000-2001) చదువుకున్న రోజుల్లో గడిపిన మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. %ణతీ% తప్పు చేస్తే దండించిన ఉపాధ్యాయులను గుర్తు చేసుకున్నారు. చిరిగిన చొక్కా అయినా వేసుకో మంచి బుక్కు కొనుక్కో అంటూ తమను క్రమశిక్షణగా మారుపేరుగా మార్చిన ప్రతి గురువుకు పేరుపేరునా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.. తరగతి గదుల్లో ఆడిన ఆటలు పాటలు ఆకతాయితనంతో చేసిన చిలిపి చేష్టలను గుర్తు చేసుకుని సరదాగా మాట్లాడుకున్నారు. ఇక్కడే పుట్టి ఎక్కడెక్కడో స్థిరపడిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించుకున్నారు. కష్టం వస్తే తోబుట్టువులుగా మేము ఉన్నామని చిన్ననాటి స్నేహితురాళ్లకు భరోసా ఇచ్చారు మీ ఇంట్లో పండగలు జరుగుతే పిలవకుండా పరవాలేదు కానీ కష్టం వస్తే అన్నయ్య అని పిలవండి అండగా నిలబడతాము. అంటూ ఒకరినొకరు కన్నీళ్లు పెట్టుకున్నారు బరువెక్కిన హృదయాలతో చిన్ననాటి స్నేహితులు నిష్క్రమించారు.. ఈ కార్యక్రమంలో ప్రధాన చార్యులు ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు...

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**శాయంపేట మే 25 ప్రజా జ్యోతి:**
ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు చిందం రవి అన్నారు. గండ్ర సత్యనారాయణ రావు ఆదేశం మేరకు మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామంలో నూతనంగా కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎంపిక చేశారు. గ్రామ శాఖ అధ్యక్షులుగా గుండెకారి రాజేందర్, ఉపాధ్యక్షులుగా నాగుల గాని రాజేందర్ రావు, ప్రధాన కార్యదర్శి కాట్మండి రవి, కొత్త గుజుల రాజేందర్, భూతాల రాజు, తుమ్మలపల్లి నగేష్, నిరంజన్ రావు, శ్రీనివాస్, ఉకయ్య, శ్రీనివాస్, సునీల్ ను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి మా వంతు కృషి చేస్తాం



**శాయంపేట మే 25 ప్రజా జ్యోతి:**
కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మా వంతు కృషి చేస్తామని ప్రగతి సింగారం కాంగ్రెస్ పార్టీ గ్రామ నూతన కమిటీ సభ్యులు అన్నారు. ఆదివారం మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో గ్రామ ఇన్చార్జిలు చల్ల చక్రపాణి, శ్రీనివాస్ రెడ్డి, రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కూరాకుల రాజు ఉపాధ్యక్షులుగా మాదార అభిలాష్,ప్రధాన కార్యదర్శి మూలగండ్ల సందీప్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచేలా ప్రతి ఒక్కరం పని చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మోరే రాజయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన మాజీ ఎమ్మెల్యే మర్తినేని ధర్మారావు




**హసన్ పర్తి,మే-25(ప్రజాజ్యోతి):**
ఈ రోజు హసన్ పర్తి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి మన్ కీ బాత్ 122వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని వీక్షించిన రాష్ట్ర క్రమశిక్షణా సంఘం చైర్మన్ మాజీ శాసనసభ్యులు మర్తినేని ధర్మారావు. వీరితో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, మాజీ ఎంపిటిసి పిట్టల కుమారస్వామి, రైల్వే బోర్డు మెంబర్ దాసరి రాజు, మేకల హరి శంకర్, హసన్ పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి,మండల కార్యదర్శి దాది మధుసూదన్, సీనియర్ నాయకులు చకిలం రాజేశ్వరరావు, మట్టెడ సుమన్, పెద్దమ్మ నరేష్,మారం కుమార్, పెద్దమ్మ కుమారస్వామి, మారం రాజేష్ తదితరులు పాల్గొన్నారు..

## కాజీపేట ఏసీపికి టి ఆర్ ఆర్ ఎస్ నేతల సన్మానం

**ఎల్కతుర్తి మే 25 ( ప్రజా జ్యోతి):**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ ప్రకటనగా కాజీపేట ఏ సీ పీ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పింగిలి ప్రశాంత్ రెడ్డి ని ఆదివారం టీఆర్ఆర్ఎస్(తెలంగాణ రైతు రక్షణ సమితి) నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఏసీపీ ఆఫీసులో ఆయనకు పూల బొకే అందించి .. శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రజల అధికారిగా పింగిలి చక్కటి పేరు సంపాదిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏసీపి మాట్లాడుతూ. ప్రతి ఒక్క రైతు జీలుగా విత్తనాలను రైతులు ఎందుకు పండించడం లేదని అన్నారు జీలుగా విత్తనాలను కూరగాయలు రైతులు పండించాలని తెలిపారు. రైతులు ఎందుకు అన్ని రకాల పంటలు పండించి రైతులు కూడా గౌరవంగా బ్రతకాలని వారికి కావలసిన సహాయ సహకారాలు అందించాలని. నకిలీ విత్తనాల సరఫరా పై దృష్టి పెట్టి పోలీసులకు సమాచారం తెలపాలని ఈ




సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు చౌల రామారావు కమలాపూర్ మండల అధ్యక్షులు నూనె రమేష్ నాయకులు సుకినె సుధాకర్ రావు, అంబీరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట ఏసీపీని కలిసిన వరికెల కిషన్ రావు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 25, ప్రజా జ్యోతి:**
కాజీపేట ఏ సీ పీ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పింగిలి ప్రశాంత్ రెడ్డిని ఆదివారం టీఆర్ఆర్ఎస్(తెలంగాణ రైతు రక్షణ సమితి) నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఏసీపీ ఆఫీసులో ఆయనకు పూల బొకే అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రజల అధికారిగా పింగిలి చక్కటి పేరు సంపాదిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు చౌల రామారావు, కమలాపూర్ మండల అధ్యక్షులు నూనె రమేష్, నాయకులు సుకినె సుధాకర్ రావు, అంబీరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పరకాలలో తిరంగా యాత్ర





**పరకాల, మే 25, ప్రజా జ్యోతి:**
జాతీయ చైతన్య మహిళ వేదిక పరకాల కన్వీనర్ వంగర సుమలత ఆధ్వర్యంలో తిరంగా యాత్ర పోచమ్మ దేవాలయం నుండి అమర ధామం వరకు సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రంగంలో మహిళలు ముందుకు సాగిపోవాలని పహల్గామ్ లో 26 మందిని పొట్టనబెట్టుకున్న ఉగ్రవాదులను భారత సైన్యం ఎంతో కచ్చితత్వంతో లక్ష్యాలను చేధించాదని అన్నారు. ఈ ఆపరేషన్ సిందూర్ లో మహిళలు ఉండటం ఎంతో గర్వకారనమని నారిశక్తి జాతీయ శక్తి అని నిరూపించారు. కల్నల్ సోఫియా ఖురేషి వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ భారతి వీర మనులతోనే " సమాధానం ఉగ్రవాదులకు సమాదానం ఇచ్చారని అన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదంపై భారత్ సైన్యం విజయ ఢంకా మోగించిన మన సైనికుల ధైర్య సాహసాలకు దేశ ఐక్యతకు శుక్రవారం రోజు పరకాలలో వ్యాపార సంఘాలు, కుల సంఘాలు, డాక్టర్స్, రాజకీయ నాయకులు, ఉద్యోగులు, మేధావులు, అధిక సంఖ్యలో మహిళలు రాజకీయాలకు అతీతంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కలం ధార పుస్తక ఆవిష్కరణ

### - పాల్గొన్న హనుమకొండ అదనపు కలెక్టర్ మేన శ్రీను

**హసన్ పర్తి, మే-25(ప్రజాజ్యోతి):**
సమాజంలో రుగ్మతలను రూపమాపడంలో కవుల పాత్ర కీలకంగా ఉండాలని హనుమకొండ అదనపు కలెక్టర్, డిఆర్డిఎ డిఆర్ డిఓ మేన శ్రీను అన్నారు. ఆదివారం హన్మకొండ పట్టణంలోని లస్కర్ బజార్ లో గల ప్రభుత్వ ప్రాక్టీసింగ్ స్కూల్ లో హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం వంగపహాడ్ వాసి నక్క కుమారస్వామి రాసిన 'కలం ధార పుస్తక ఆవిష్కరణ'సభ జరిగింది.కార్యక్రమానికి తెరసం అధ్యక్షులు పొట్లపల్లి శ్రీనివాస్ రావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథి మేన శ్రీను మాట్లాడుతూ సమాజానికి కవి, రచయిత ఒక ప్రతిభింబంగా, ఒక చైతన్యవంతమైన మార్గదర్శిగా, సామాజిక




మార్పుకు ఒక ప్రేరణగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్, గ్రామీణాభివృద్ధి సంస్థ డిఆర్ డిఓ మేన శ్రీను,'కలం ధార'పుస్తక రచయిత నక్క కుమారస్వామి, విశ్రాంత ఆచార్యులు బన్న ఐలయ్య, కవులు వల్లంపట్ల నాగేశ్వర్ రావు,డాక్టర్ దేవులపల్లి ప్రవీణ్, మహ్మద్ సిరాజొద్దీన్,బిల్ల మహేందర్, నాగబెల్లి జితేందర్ సామ్రాట్,టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య, కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు అండగా ఎమ్మెల్యే నాగరాజు

–1.5కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్డు.

- 2.5 కోట్ల రూపాయలు నిధులతో డ్రైనేజీ, రోడ్లకు శంకుస్థాపన





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 25, ప్రజా జ్యోతిః** వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి పనులలో భాగంగా నేడు 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లి వికలాంగుల కాలనీకి 1 కోటి 50 లక్షల రూపాయల సాధారణ నిధులతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. శుక్రవారం రోజు దాదాపు 2.20 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. శిలాఫలకం ఏర్పాటు చేసిన కొబ్బరికాయ కొట్టిన ప్రతి అభివృద్ధి కార్యక్రమం నిర్ణీత సమయంలోనే పూర్తిచేస్తామని ప్రజలకు ప్రజా ప్రభుత్వం నిజమైన భరోసా ఇస్తుందని పేర్కొన్నారు. నిత్యం వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం, నూతన ఆవిష్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించి వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జన్ను శీభరాణి – అనీల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు బుద్దె పెద్దన్న, రైతు రాజు, గాదె రాము, బిజిలి సంపత్, అఖిల్ తో పాటు వికలాంగుల కాలనీ ప్రజలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి

**భీమదేవరపల్లి మే 25 ప్రజా జ్యోతి...**

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే , ముల్కనూర్ సహకార సంఘం అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి. ఆదివారంభీమదేవరపల్లి మండలం చంటయ్యపల్లి గ్రామానికి చెందిన గుర్రాల స్వప్న, భాస్కర్ రెడ్డిల కుమార్తె వివాహం బీ ఆర్ కే గార్డెన్స్ కొత్తకొండ గ్రామం నందు జరగగా హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి విచ్చేసి నూతన వధూ వరులని ఆశీర్వధించి నూతన జంటకి శుభాకాంక్షలు అందించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్ష

11 మంది గైర్హాజరు

పరీక్ష తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 25, ప్రజాజ్యోతి** గ్రామ పాలన ఆఫీసర్స్ టెస్ట్ 2025 ఆదివారం ప్రశాంతంగా జరిగింది. జిల్లాకు సంబంధించి హనుమకొండలోని సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ లో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రంలో 133 అభ్యర్థులకు గాను 122 మంది అభ్యర్థులు హాజరై పరీక్ష రాశారు. 11 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్ష నిర్వహించిన సెయింట్ పీటర్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సందర్శించారు. పరీక్ష జరుగుతున్న తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇంతకుముందు రెవెన్యూ శాఖలో పనిచేసిన వీఆర్వోలు, వీఆర్ఏలు గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్షను రాశారు.కలెక్టర్ వెంట ఆర్డిఓ డాక్టర్ కె.నారాయణ, కలెక్టరేట్ ఏవో గౌరీశంకర్, చీఫ్ సూపర్డెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# “అపూర్వ” విద్యార్థుల సమ్మేళనం.

గురువులను సన్మానించిన విద్యార్థులు.



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 25, ప్రజా జ్యోతిః**

ప్రతి ఒక్కరి జీవితంలొ స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు, చిలిపి పనులు కష్టం, సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం. ఆనందం, బాల్యం,గత స్మృతులు,కరచాలనాలు, చెమ్మగిల్లిన కళ్ళతో అలింగనాలు, గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచి పోయి చిన్న పిల్లల కేరింతలతో శనిగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణం కోలాహలంగా మారింది. ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హొదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. శనిగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పండుగగా మారింది. 25 తర్వాత ఎక్కడెక్కడికో వెళ్ళిన వారు కొందరు, ఎక్కడెక్కడో స్థిర పడిన వారు కొందరు, ఉద్యోగాల్లో కొందరు, సహదర్మచరినిలుగా కొందరు, వివిధ స్తితుల్లో జీవిస్తూ తమ మిత్రులను కలవాలనే తలంపులో ఆనాటి విద్యార్థులైన కొంత మంది విద్యార్థులకు ఆలోచన కలిగింది. ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు, తమ కుటుంబ పరిస్థితులు, నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆడిన ఆటలు, పాటలు అలరించాయి. వచ్చిన పూర్వ విద్యార్థులు గురువులకు పాదపూజ, ఆత్మీయ సన్మానం చేసి సాయంత్రం వరకు అక్కడే గడిపి బరువెక్కిన హృదయాలతో ఎవరి గమ్య స్థానాలకు వారు కదిలారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# విస్తృతంగా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

నిర్వహిస్తున్న ఎల్కతుర్తి, కమిటీ సభ్యులు...



**ఎల్కతుర్తి మే 25 (ప్రజా జ్యోతి)ః**త్రైత సిద్ధాంత ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ 101 త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంథాల ప్రచారాన్ని హనుమకొండ జిల్లా చింతగట్టు క్యాంపు పరిధిలోని భీమారం ఆదివారము రోజున విస్తృతంగా దైవ జ్ఞాన ప్రచారం నిర్వహించారు. ఎల్కతుర్తి కమిటీ సభ్యులు మాట్లాడుతూ. దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకం అని. మతాలు నిషిద్ధం అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి అన్నారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానమును తెలియజేస్తుంది ప్రతి ఒక్కరు కర్మయోగం విశిష్టత. త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలని ముఖ్య ఉద్దేశంతో భగవద్గీత గ్రంథాల ప్రచారం నిర్వహిస్తున్నామని అన్నారు. మన శరీరంలో దేవుడు మూడు ఆత్మలుగా విభజింపబడి ఉన్నాడని. జీవాత్మ. ఆత్మ. పరమాత్మల గురించి తెలుసుకోవడమే త్రైత సిద్ధాంతం అని తెలిపారు. భగవద్గీతలో కర్మయోగం. బ్రహ్మయోగం భక్తియోగం అనేవి దైవ ధర్మాలు అని వాటి ప్రకారం నడుచుకుంటే కర్మ నుండి బయటపడేసి మనిషికి ముక్తిని ఇస్తాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞానవేదిక ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదా నిరంజన్ సిద్ధాంతి, కమిటీ సభ్యులు, వెంకట్, శ్రీరామోజు సతీష్ చారి, రాకేష్ , సిద్ధార్థ్, ఆశ్రిత, క్షేత్రజ్ఞ, రాణి, జ్యోతి, రేవతి, స్రవంతి, శ్రీలత, అనూష, దివిజ, రిసాన్, మోక్షజ్ఞ, దైవ జ్ఞాన ప్రచారంలో పాల్గొన్నారు.